
అజయ్‌కుమార్


సత్యనారాయణ


పతంజలి


శ్రీనివాస్


సునంద

## 'నేషనల్ జియోసైన్స్-2010' అవార్డులకు

# ఇన్‌కాయిస్ శాస్త్రవేత్తల ఎంపిక

నిజాంపేట: ప్రగతినగర్‌లోని భారత జాతీయ సముద్ర సమాచార కేంద్రం (ఇన్‌కాయిస్)కు చెందిన ఐదుగురు శాస్త్రవేత్తలు జాతీయ జియోసైన్స్-2010 అవార్డులకు ఎంపికయ్యారు. విపత్తుల నివారణలో విశేష కృషి చేసినందుకు అవార్డులు దక్కాయని కేంద్రం పరిపాలనా విభాగం అధికారి కె.కె.వి. చారి తెలిపారు. డాక్టర్ టి.శ్రీనివాసకుమార్, బి.వి.సత్యనారాయణ, సి.హెచ్.పతంజలికుమార్, ఎం.వి.సునంద, బి.అజయ్‌కుమార్ లు ఈ అవార్డులకు ఎంపికయ్యారు. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో గురువారం జరిగే కార్యక్రమంలో అవార్డుల్ని వారు అందుకోనున్నారని చారి పేర్కొన్నారు.